విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

గురువారం 4 జూలై 2024 8 పేజీలు

వర్షం కోసం
రైతన్నల ఎదురు చూపు

❑ నీరు లేక బోసిపోతున్న చెరువులు

❑ ఆందోళనలో రైతులు

విశాలాంధ్ర-మార్కాపురం : వర్షాలు కురవక పోవడంతో చెరువులన్నీ ఖాళీగా దర్శనమి స్తున్నాయి. ఋతుపవనాలు వెనక్కి మళ్లడంతో వర్షాలు కురవక చెరువుల్లో నీరు లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. జూన్ మొదటి వారంలోనే రుతుపవనాలు వచ్చి వర్షపు జల్లులు మాత్రమే పడ్డాయి. దీంతో చెరువుల్లో చుక్కనీరు లేదు. రైతులకు ఆసరాగా ఉండే చెరువులు అభి వృద్ధికి నోచుకోక నిరుపయోగంగా దర్శనమి స్తున్నాయి. ఇటీవల కాలంలో చెరువులు పూడికతో నిండి పోయాయి. పూడిక తొలిగించకపోవటంతో ఒకటి. రెండు వర్షాలకే చేరిన కొద్దిపాటి నీటికే చెరువులు నిండి తెగిపోతున్నాయి. దీనితో ఆయ కట్టు చివరి దశకు వచ్చే సరికి నీరు అయిపోయి. పంటలు ఎండిపోతున్నాయి. మార్కాపురం డివిజన్‌లో సుమారు 136 మైనర్ చెరువులు, ఆసియాలోనే అతిపెద్దదైన కంభం చెరువులు ఉన్నాయి. అధికారికంగా 6854 ఎకరాలు సాగవుతుండగా, మైనర్ చెరువుల కింద 44,434 ఎకరాలు సాగులో ఉన్నాయి. డివిజన్లో పెద్దార వీడులో 11, దొనకొండలో 38, తర్లుపాడులో 19, యర్రగొండపాలెంలో 27, పుల్లలచెరువులో 28, త్రిపురాంతకంలో 11, అర్ధవీడులో, 23, బేస్తవారపేటలో '21 చెరువులు పుల్లలచెరువులో 23. త్రిపురాంతకంలో 11, అర్ధ వీడులో 23, బేస్తవారపేటలో 21 చెరువులు ఉన్నాయి.

మార్కాపురం నియోజకవర్గంలో :ఇందులో మార్కాపురంలో 27, తర్లుపాడులో 8, కొనక నమిట్లలో 9, పొదిలిలో 5 ఉన్నాయి. చెరువు పరిధిలో 100 ఎకరాలు కంటే తక్కువ ఆయకట్టు ఉంటే

మిగతా 2 లో ...

పనుల్లో నాణ్యత ఉండాలి

కలెక్టర్ తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు : ఉపాధి హామీ చట్టం క్రింద చేపట్టే పనులలో నాణ్యత, సత్వరం పూర్తిచేయుట ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా చెప్పారు. బుధవారం ఆమె జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) అధికారులతో ప్రకాశం భవనంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వ హించారు. డ్వామా ఆధ్వర్యంలో వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా చేపడుతున్న పనులపై ఆమె ఆరా తీశారు. జిల్లాలోని కూలీలకు లభిస్తున్న రోజువారీ వేతనం, రాష్ట్ర స్థాయిలో లభిస్తున్న రోజువారీ సగటు వేతనం, జిల్లాలో కల్పిస్తున్న పని దినాల సంఖ్య,సగటు పని దినాల సంఖ్య తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ విషయాలలో రాష్ట్ర సగటు కంటే, జిల్లా సగటు మెరుగ్గా ఉండేలా పనిచేయాలని స్పష్టం చేశారు. కేవలం పూడికతీత పనులకే పరిమితంకాకుండా స్థానిక అవసరాలను గుర్తించి ఉపాధి పనులు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే చేపట్టిన వ్యవసాయ అనుబంధ పనులను పూర్తి చేసేందుకు గడువును నిర్దేశించుకోవాల్సి ఉన్నద న్నారు. అనుమతి లభించినా ఇప్పటికీ ప్రారంభించని పనులను సత్వరమే ప్రారంభించాలన్నారు. క్షేత్ర స్థాయిలో అనుమతిస్తూ తీర్మానాలు చేసిన పనుల ప్రతిపాదనలను తుది ఆమోదం కోసం తనకు పంపాలని ఆదేశించారు. ఉపాధి కూలీల సంఖ్య పెరిగేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశా రు. ఈ సమావేశంలో డ్వామా పి.డి. అర్జునరావు, అదనపు పి.డి. (వాటర్ షెడ్) వండర్ మెన్, జిల్లా ఉద్యానశాఖ అధికారి గోపీచంద్, ఏ.పి.ఎం.ఐ.పి. పి.డి. పి.వి. రమణ, జిల్లా సెరీకల్చర్ అధికారి సుజయ్కుమార్, డ్వామా ఏ.పి.డి.లు, ఏ.పి.ఓ.లు, ఈ.సి.లు, వాటర్ షెడ్ పి.ఓ.లు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు
మౌలిక వసతులు కల్పించండి:దాసు

♦ మున్సిపల్ ఆవరణంలో నిరసన ప్రదర్శన

విశాలాంధ్ర - చీరాల : పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే పారిశుధ్య కార్మికులకు మౌలిక వసతులు కల్పించాలని ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోటీ దాసు,బుదవారం చీరాల మునిసిపల్ అఫీసు ఆవరణలో పారిశుధ్య కార్మికులకు కనీస వసతులు కల్పించాలని కోరుతూ నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోటి దాసు మాట్లాడుతూ చంద్రబాబు గత ప్రభుత్వంలో పట్టణంలో చెత్తను తరలించేందుకు ఏర్పాటు చేసిన వాహనాలను వైసీపీ నాయకులు నిర్వీర్యం చేశారని బాగుచేయించమంటే మీరే బాగుచేయించుకోండి అంటూ బలవంతంగా పారిశుధ్య కార్మికుల చేత చేయిస్తున్నారని అన్నారు. అరకొర జీతాలు తీసుకునే పారిశుధ్య కార్మికులతో వాహనాలు బాగుచేయించ డమేమిటో అర్థం కావడం లేదని మునిసిపాలిటి నిధులు ఏం చేస్తున్నారో తెలపాలని అన్నారు.నిరంతరం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే పారిశుధ్య కార్మికులకు బ్లౌజులు శానిటరీ వస్తువులను ఇవ్వడం లేదని తక్షణమే వారికి అందించాలని అన్నారు.ఇద్దరు చేయాల్సిన పనిని

మిగతా 2 లో ...

వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలం ఇవ్వాలి

❍ 32 మందికి పట్టాలు .... కుట్రలో భాగమే

❍ అవినీతికి పాల్పడి అనర్హులకు పట్టాలు

విశాలాంధ్ర - చీరాల : నియోజకవర్గంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు విషయంలో అక్రమాలు జరిగాయి అంటూ సీనియర్ జర్నలిస్టు నాయుడు నాగార్జున రెడ్డి పబ్లిక్ గ్రీవెన్స్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం ఉదయం చీరాల తహసిల్దార్ కార్యాలయంలో విచారణ జరిగింది. విచారణకు పలువురు జర్నలిస్టులు హాజరై, చీరాలలో జర్నలిస్టులకు ఇళ్లల్ల స్థలాల మంజూరు విషయమై జరిగిన వ్యవహారాన్ని తహసీల్దార్‌తో చర్చించారు. అనంతరం విచారణకు హాజరైన జర్నలిస్టుల వాదనలను నమోదు చేశారు. 2018లో చీరాల తహసీల్దార్ కార్యాలయం వారు ఎటువంటి చట్టబద్ధత లేకుండా ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా కొద్దిమంది అర్హులైన జర్నలిస్టులతో కలిపి ఎక్కువ మంది అనర్హులకు అక్రమ పద్ధతిలో జర్నలిస్టు ముసుగులో మొత్తం 32 మందికి ఒక్కొక్కరికి మూడు సెంట్లు ఇంటి స్థలం పట్టాలు మంజూరు చేయడం జరిగింది. ఈ విషయమై అప్పటి ఉమ్మడి ప్రకాశం జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ ను స్వయంగా కలిసి ఫిర్యాదు చేయగా,సదరు పట్టాల మంజూరును తాత్కాలికంగా నిలిపివేశారు. అప్పటినుండి ఇప్పటి వరకు చీరాల నియోజకవర్గంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయలేదు. 2024 ఎన్నికల ముందు అత్యంత గోప్యత పాటిస్తూ ఇంటి స్థలం మంజూరైన జర్నలిస్టుల జాబితా బహిర్గతం చేయకుండా గతంలో ప్రకటించిన 32 మందికి ఇంటి స్థలం మంజూరు చేస్తూ హడావిడిగా ఎన్నికల ముందు మార్చి నెల 3 తేదీన ఈపూరుపాలెం రెవిన్యూ గ్రామ సర్వే నెంబరు 859-3 నందు పొజిషన్ చూపిస్తూ ఇంటి స్థలం పట్టా మంజూరు చేశారు.

- తహసీల్దార్‌కు జర్నలిస్టులు ఫిర్యాదు

ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా, ఎటువంటి చట్టబద్ధతలేని విధంగానూ, సిసియల్ఏ అనుమతి లేకుండా,ఐ అండ్ పిఆర్ వారికి ఏమాత్రం సమాచారం లేకుండా మంజూరు చేసిన 32 పట్టాలని రద్దు చేసి చీరాల నియోజకవర్గంలోని అర్హులైన యావత్తు వర్కింగ్ జర్నలిస్టులందరికీ 3 సెంట్లు ఇంటి స్థలం మంజూరు చేయుటకు తగు చర్యలు చేపట్టడంతో పాటు చట్ట విరుద్ధంగా పట్టాల మంజూరుకు ప్రయత్నించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు ఫిర్యాదు చేశారు. తహశీల్దార్‌ను కలిసిన వారిలో మీడియా కో- ఆర్డినేటర్ యస్.నాగార్జున, వర్కింగ్ జర్నలిస్ట్ లు జి.సూర్య ప్రకాష్, డి.రాంబాబు,చుక్కా సాంబ శివరావు,మిరియాలకోటేశ్వరరావు,దాసరి మణికంత తదితరులున్నారు.

పారిశుధ్య కార్మికులకు కనీస వసతులు కల్పించండి

(మొదటిపేజీ తరువాయి)

బలవంతంగా ఒక్కరితో చేయిస్తున్నారని,రిటైర్ అయిన కార్మికుల స్థానంలో కొత్త కార్మికులను నియమించడంలేదని అన్నారు.పారిశుధ్య కార్మికులకు గత మూడు సంవత్సరాల నుంచికొబ్బరి నూనె,చెప్పులు ఖ్లౌజులు,ఇవ్వాల్సిన అధికారులు ఇవ్వడం లేదని అన్నారు.చెత్త తీసుకెళ్లే ట్రాలీలు వీలైనంత త్వరలో బాగు చేయించకపోతే పని ఆపేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు అచ్యుతుని బాబురావు,బాపట్ల శ్రీను,మాల్యాద్రి,పారిశుధ్య కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ని నిషేధించాలి

-ఈఓఆర్‌డి కోనంకి శ్రీనివాసులు

విశాలాంధ్ర-పామూరు : సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని స్వయంకృషి సేవ సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈఓఆర్డి కోనంకి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మారెడ్డి, డాక్టర్ షేక్ నాయబ రసూల్ లు మాట్లాడుతూ రీసైక్లింగ్ చేసే పద్ధతి లేకపోవడంతో 100 మైక్రోన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ వస్తువులన్నిటి పైన కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. ప్లాస్టిక్ స్టిక్స్ ఉన్న ఇయర్ బర్డ్స్, బెలూన్లు, ప్లాస్టిక్ జెండాలు, ప్లాస్టిక్ పుల్ల, కవర్లు తదితర 16 రకాల వివిధ వస్తువుల్ని నిబంధనలని ఉల్లంఘించి ఈ వస్తువులు తయారు చేసినా, వినియోగించిన ఐదేళ్ల జైలు శిక్ష ఒక లక్ష రూపాయలు జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఉత్తర రావు, పిఈటి ఉపాధ్యాయురాలు మస్తానీ, వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రతాప్ రెడ్డి, మండ్ల మల్లికార్జున, నాగి. రసూల్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల ముఖంలో ఆనందం చూడాలి

- గిద్దలూరు వ్యవసాయ శాఖ ఏడి బాలాజీ నాయక్

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని గిద్దలూరు వ్యవసాయ సంచాలకుల ఆఫీస్ నందు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ప్రపంచ వ్యవసాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ రైతులకు స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటం, శాలువాతో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా రైతులను సత్కరించడం జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న గిద్దలూరు వ్యవసాయ శాఖ సంచాలకులు బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులకు రైతే ఆదర్శంగా అధిక పంటలు పండించి ముందుండాలన్నారు. ప్రతి రైతు ముఖంలో ఆనందం చూడడమే వ్యవసాయ శాఖ అధికారుల అలాగే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఉద్దేశం అన్నారు. రైతులు తక్కువ పెట్టుబడులతో ఎక్కువ పంటలు పండించడానికి అలవాటు పడాలన్నారు అధికంగా ఎరువులు,పురుగుమందులు వాడకూడదన్నారు అవకాశమున్న చోట డ్రిప్పు స్ప్రింకులర్లు ఉపయోగించుకోవాలన్నారు అలాగే పాడికి అనుసంధానంగా రైతులు కోళ్లను విరివిగా పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ రెడ్డి,సాంకేతిక వ్యవసాయధికారి మహబూబ్ బాషా, భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి ఆంజనేయులు జిల్లా ఎస్ సి సెల్ మట్టేమల పుల్లయ్య, కంభం మండలం నుండి వెంకట్ నరేష్ ప్రకృతి వ్యవసాయదారులు గిద్దలూరు మండలం రైతు కాకనూరు తిరుపాల్ రెడ్డి ఆర్టికల్చర్ రైతుబి పేట మండలం ఆర్టికల్చర్ రైతులు రవి పద్మ కొమరోలు మండలం తోట వెంకటేశ్వర్లు మిల్లెట్ పండించే రైతులు సన్మానంలో పాల్గొన్నారు.

వర్షం కోసం రైతన్నల ఎదురు చూపు

(మొదటిపేజీ తరువాయి)

పంచాయతీ రాజ్ చెరువులుగా, 100 ఎకరాలపైబడి ఆయకట్టు భూమి ఉన్న చెరువులను మైనర్ ఇరిగేషన్ చెరువులుగా గుర్తిస్తుంటారు. తర్లుపాడు మండలంలో పోతలపాడు, తుమ్మ లచెరువు, గొల్లపల్లె గ్రామాల్లో నీటి పారుదల శాఖ పరిధిలో చెరువులు ఉన్నాయి. వీటి పరిధిలో 1080 ఎకరాల ఆయకట్టు భూమి ఉంది. ఇవి కాక పం చాయతీ రాజ్ పరిధిలో మరో 20 కుంటలు ఉన్నాయి. ప్రభుత్వం చెరువుల మరమ్మతులకు నిధులు విడుదల చేస్తేనే మరమ్మతులు జరిగే అవ కాశం ఉంది. ప్రస్తుతం చెరువులో నీరు లేకపో వటంతో ఎడారులను తలపిస్తున్నాయి. కొనకన మిట్ల మండలంలోని తువ్వపాడు, వద్దిమడుగు, అంబాపురం, చినమనగుండం, చినారికట్ల పెరుమాళ్ల క్రిష్ణమ్మ వాగు.

చుక్కనీరు లేని వేములకోట చెరువు :

మండలంలోని వేముల కోటలో మదుగుముక్కు పాపయ్య, పెదారికట్ల పాపిరెడ్డి చెరువులు ఉన్నాయి. వర్షాకాలంలో భారీ వర్షాలు కురవక పోవటంతో చెరువులు బీడు భూములను తలపిస్తున్నాయి. దీంతో ఆయా చెరువుల ఆయకట్టు కింద భూములు సాగు చేసుకొనే రైతులు నిరుత్సాహానికి గురయ్యారు. ముందస్తు వర్షాలు కురిసి చెరువులకు నీరు వస్తే పంటలు సాగు చేసుకునేందుకు వీలుగా ఉండేదని పలువురు రైతులు తెలిపారు. భారీ వర్షాలు కురిస్తే తప్ప చెరువులకు పుష్కలంగా నీరొచ్చే పరిస్థితి లేదు. చెరువుల్లో నీరుంటే తువ్వపాడు చెరువు కింద 2019 ఎకరాలు, వద్దిమడుగు చెరువు 670 ఎకరాలు, చినారికట్ల పెరుమాళ్ల కిష్టమ్మ చెరువు 253 ఎకరాలు, అంబాపురం చెరువు 85 ఎకరాలు, వాగుమడుగు ముక్కు పాపయ్య చెరువు 226 ఎకరాలు, పెదారికట్ల పాపిరెడ్డి చెరువు 127 ఎకరాలు చొప్పున మొత్తం 3380 ఎకరాలు సాగుచేసుకోవటానికి అవకాశం ఉంటుంది.

ఆయకట్టు సాగు ప్రశ్నార్థకం :

మార్కాపురం మండలంలోని ఏ ఒక్క చెరువులో నీళ్లు లేక అలంకార ప్రాయంగా ఉన్నాయి. మండలంలో 27 చెరువులు ఉన్నాయి. వీటిలో 19 పం చాయతీరాజ్, 8 మైనర్ ఇరిగేషన్ చెరువులున్నాయి. మార్కాపురం చెరువు సప్లయ్ ఛానల్ కింద 907 మార్కాపురం చెరువు కింద 1108 ఎకరాలు, ఎకరాలు, బోడపాడు బంధంబావి 170 ఎకరాలు, భూపతిపల్లె చెరువు 1009, కోలభీముపాడు చెరువు 108, కొంగల వాగు 114. తిప్పాయపాలెం రిజర్వా యర్ 1192, బోడపాడు చెరువు 58, గొట్టిపడియ 179, గజ్జలకొండ చెరువు 70, వేములకోట చెరువు కింద 774 ఎకరాల ఆయకట్టు ఉంది.

చెరువులకు చేరని నీరు - ఆశలొదిలిన రైతులు :

పొదిలి మండలంలో తరతరాలుగా రైతులకు ఇంత తిండి గింజలకు ఆదరువుగా ఉన్న చెరువులకు ఇటీ వల కాలంలో కొద్ది నీరు కూడా చేరింది లేదు. అసలే చెరువులకు నీరు వచ్చేది ఎప్పటికో...అది కూడా పొలాలకు చేరకపోవటంతో రైతాంగం చెరువు ఆయకట్టుపై ఆశలు వదులు కుంటున్నారు.

ఆక్రమణలకు గురైన కాలువలు రూపు కోల్పోయి. ఇక్కడో కాలువ ఉండాలి. కనపడటం లేదు అనే స్థాయికి వెళ్లింది. ముసి రిజర్వాయర్ పరిధిలో సుమారు 1200, తీగదుర్తిపాడు, రామాపురం చెరు వులకు సంబంధించి 1000 ఎకరాల్లో, పెద్ద చెరువు. కింద 811.71, చిన్నచెరువు 238.54 హెక్టార్ల విస్తీర్ణంలో పంటలు సాగు చేసేవారు. అనధికారికం గా మరో 2 వేల ఎకరాల్లో మాగాణి భూములు సాగు చేసేవారు. పదేళ్లుగా పొదిలికి సంబంధించి చెరువుల కింద సాగు క్రమేపీ తగ్గిపోతుంది. ప్రస్తుతానికి బోర్ల కిందనే ఆధారపడి గతంలోని మాగాణి భూములు సాగుచేసుకుంటున్నారే తప్ప చెరువుల్లోని నీరుపై ఎటువంటి ఆశలు లేవు.

పెద్దారవీడు మండలంలో :

పెద్దారవీడు మండలంలోని పెద్దారవీడు చెరువు కింద 195 ఎకరాలు, దేవరాజుగట్టు చెరువుకింద 114. సుంకేశుల 116, కలనూతల 550, తంగిరాలపల్లి 102, ఓబులక్కపల్లి 477. సానికవరం కోనప్పచె రువు కింద 102, వైదిపాడు చెరువు కింద 278. తీగలేరు సప్లై చానల్ కింద 107, చిన్నగుడిపాడు. చెరువు కింద 324 ఎకరాలు సాగవుతాయి.

పెద్దదోర్నాల మండలంలో :

గంటవానిపల్లి రిజర్వాయరు కింద 840 ఎకరాలు, వై చెర్లోపల్లి తీగలేరు కింద 634 ఎకరాలు, కడపరా జుపల్లి చెరువుకింద 268 ఎకరాలు, తిమ్మాపురం చెరువు కింద 302 ఎకరాలు, చట్టుతండ కింద 155 ఎకరాలు సాగులో ఉన్నాయి.

అయితే ఈ ఏడాది. వీటికి మరమ్మతులు చేపట్టకపోతే వర్షాలకు . వచ్చేనీరు వృధాగా పోయే ప్రమాదముంది. ప్రభుత్వం స్పందించి మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

విద్యతోనే బంగారు భవిష్యత్తు

ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్

విశాలాంధ్ర-సంతనూతలపాడు : పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకుప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ పేర్కొన్నారు, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం విద్యార్థులకు మండల స్థాయి స్టూడెంట్ కిట్లు పంపిని కార్యక్రమం ఇన్‌ఛార్జి ప్రధానో ఉపాధ్యాయురాలు ఎన్ ఉమామహేశ్వరి పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య తదితరులకు హాజరయ్యారు. అనంతరం జరిగిన సభ కార్యక్రమానికి ఎంఈఓ డి వెంక రెడ్డి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో బి ఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ దేశ విదేశాలలోనే వివిధ రంగాలలో ఉద్యోగులు టాపర్స్ ప్రభుత్వ పాఠశాలలో వీటిని అభ్యసించిన వారేనని అన్నారు, తన తండ్రి దానం ఐఎఎస్ అని అప్పట్లో రాష్ట్రంలో 13 వ ర్యాంకు సాధించారన్నారని ఎందరికో ఉద్యోగాలను ఇచ్చారని అన్నారు. చదువు అనేది నేటి సమాజంలో ముఖ్యమని ప్రతి ఒక్క విద్యార్థి బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని బలహీన వర్గాల వారు విద్య పట్ల ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. విద్యార్థులకు బ్యాగులు నోటు పుస్తకాలు టెక్స్ట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో డి వి ప్రసాద్ ఎంపీపీ బుడంగుంట విజయ సర్పంచ్ దర్శి నాగమణి టీడీపీ నాయకులు అడకా స్వాములు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు మాజీ జడ్పీటీసీ తన్నీరు శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు నల్లూరి కృష్ణారావు తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు బొడ్డు శంకర్ మన్నం రంగనాయకమ్మ తెలుగు మహిళా అధ్యక్షురాలు నార్నే మాధవి లతరావులపల్లి సురేష్ దుంప కోటిరెడ్డి తాటితోటి నరసింహారావు ఆళ్ల రాము దుంప కోటిరెడ్డి అట్లూరి అశోక్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉప్పుగుండూరులో ఘనంగా మెకానిక్ డే వేడుకలు

విశాలాంధ్ర నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరులో మెకానిక్ దినోత్సవ వేడుకలు బుధవారం బైక్ మెకానిక్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత యూనియన్ జెండాను అధ్యక్షులు శివకాంతారావు(మెకానిక్ శ్రీను) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మెకానిక్ వర్కర్లు అందరూ యూనియన్ ఉంటే ఎవరికీ ఏ సమస్య వచ్చినా యూనియన్ పరంగా పరిష్కరించు కోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ యూనియన్‌లో సభ్యులుగా చేరాలని తెలిపారు. అనంతరం అల్పాహారం ఏర్పాటు చేసారు తదుపరి బైక్ ర్యాలీగా బయలు దేరి ఒంగోలులో యూనియన్ ఆధ్వర్యంలో జరిగే ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు అత్తంటి సురేష్ ,ట్రెజరరీ యు బసవయ్య,కార్యదర్శి షేక్ బాజీ,ఏసు,తేళ్ల సుబ్బయ్య,శివ, బి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు వేసేదెన్నడు..?

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండల పరిధిలోని కవలకుంట్ల గ్రామానికి వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారైంది. నాయుడుపాలెం నుంచి పుల్లలచెరువు వెళ్లే మధ్యలో ఉన్న ఈ రోడ్డును గ్రామ పరిసరాల వరకూ సిమెంట్ రోడ్డు వేస్తామని చెప్పారు. అందుకోసం గ్రామం మధ్యలో రోడ్డుకు తారు వేయకుండా వదిలేశారు. ఆ రోడ్డుపై గుంతలు పడినప్పుడు మాత్రం గ్రావెల్ తోలి సరి పెడుతున్నారు. సిమెంట్ రోడ్డు వేసేందుకు కేటాయించిన నిధులను కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కై కాజేశారని విమ ర్శలు వినిపిస్తున్నాయి. ఆ రోడ్డులో గుంతలు పడిన కారణంగా వర్షా కాలంలో నీరు నిలిచి వాహన దారులు గుంతలు ఉన్నవి తెలియక ప్రమా దాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సిమెంట్ రోడ్డును వేసి ఇబ్బందులు తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండల పరిధిలోని నిడమానూరు గ్రామానికి చెందిన కీర్తిశేషులు మారెళ్ళ విజయలక్ష్మి జ్ఞాపకార్థంగా మారెళ్ళ విజయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి కుమారులు టీడీపీ నాయకులు మారెళ్ళ శ్రీనివాసరావు, మరియు మారెళ్ళ ఆంజనేయులు అంబేద్కర్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, యాజమాన్యం మారెళ్ల శ్రీనివాసరావును ఘనంగా సత్క రించారు. నిడమానూరు టీడీపీ నాయకులు ఊదరగుడి శ్రీనివాసరావు,ఇసుక శ్రీని వాసరెడ్డి, భీమవరపు శ్రీనివాసరావు, నలమలపు అంక 'రెడ్డి,కసపర్తి ఆంజనేయులు,లెక్కనబోయిన విజయ్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర-కొమరోలు : మండల కేంద్రమైన కొమరోలు గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు బుధవారం పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, స్వచ్ఛ భారత్ కార్మికులు నిరసన దీక్ష చేపట్టారు. 20 నెలలగా పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు 30 నెలలకు పైగా స్వచ్ఛభారత్ కార్మికులకు జీతాలు చెల్లించకపోవడంపై పారిశుద్ధ్య కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి మరి తమ కుటుంబాలను పోషించు కుంటున్నామని తక్షణమే తమ వేతన బకాయిలను చెల్లించాలంటూ పారిశుద్ధ్య కార్మికులు డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికుల నిరసన దీక్షకు కార్మిక సంఘాలు మద్దతు తెలిపాయి.

117 జీవోను రద్దు చేయాలి

ఏపీ ఎస్టీయూ డిమాండ్

విశాలాంధ్ర-మార్కాపురం : ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసిన 117వ జీవోను రద్దు చేసి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు కే. ఎర్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తర్లుపాడు మండల ఎస్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నూతన ప్రభుత్వం 117వ జీఓను రద్దుచేసి ఉపాధ్యాయులకు భారంగా ఉన్న యాప్లను తొలగించి తల్లికి వందనం కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మాత్రమే అందజేయాలని, అప్పుడే ప్రభుత్వ పాఠ శాలలు బలోపేతం అవుతాయని అన్నా రు. కావున ఈ తల్లికి వందనం కార్యక్ర మాన్ని ఎవరికి అందజేసేది వీలైనంత త్వరగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు సిపిఎస్ కాకుండా ఓపిఎస్ అమలు చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులలో డీఎస్సీ నిర్వహించే లోపు విద్యావాలంటీర్లను నియమించి, బోధనను కొనసాగించే విధంగా చూడాలని, ప్రతి ఉన్నత పాఠశాలకు డేటా ఆపరేటర్ ఇవ్వాలని,అలాగే ప్రతి ఎం ఆర్ సి కి ఒక జూనియర్ అసిస్టెంట్ పోస్టును మంజూ రు చేయాలని, ఉపాధ్యాయులకు పదోన్న తులు షెడ్యూల్ను ప్రకటించాలని ప్రభుత్వాన్ని అయన కోరారు. జిల్లా మైనార్టీ కన్వీనర్ ఎస్.కె మౌలాలి, తర్లు పాడు మండల శాఖ అధ్యక్షులు కే జగన్ బాబు, ప్రధాన కార్యదర్శి ఎస్కే నజీర్, ఎస్టియు మండల నాయకులు సిహెచ్ కాశయ్య, కేవీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ మాఫియాపై చర్యలు తీసుకోవాలి

◆కూటమి పాలనలో ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రక్షాళన

◆జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు ఊదరగుడి స్టాలిన్ బాబు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ప్రజాపంపిణీ వ్యవస్థను ప్రక్షాళన చేసి,రేషన్ బియ్యం అక్రమ రవాణా చేసే మాఫియాపై ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఉందని జనసేన పార్టీ నాగులుప్పలపాడు మండల ఉపాధ్యక్షులు ఊదరగుడి స్టాలిన్ బాబు అన్నారు. బుధవారం ప్రకటన ద్వారా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే ఈ దిశగా అస్తవ్యస్తంగా మారిన ప్రజా పంపిణీ వ్యవస్థను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసేందుకు ఆహార, పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సిద్ధం కావడం హర్షణీయమని వెల్లడించారు.

వైసీపీ పాలనలో రేషన్‌మాఫియా ఆగదాలు :

గత వైసీపీ ప్రభుత్వంలో రేషన్ బియ్యం అక్రమరవాణాకు అడ్డులేకుండా పోయిందని, పేదలకు అందాల్సిన బియ్యాన్ని పంపిణీ చేయకుండానే బొక్కేసారని మండిపడ్డారు. అప్పట్లో అధికారులు కూడా రేషన్‌బియ్యం మాఫియాను కట్టడి చేయలేకపోయారని వెల్లడించారు. దీంతో పాటు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పౌర సరఫరాల శాఖలో అవినీతి తారాస్థాయికి చేరిందన్నారు. ముఖ్యంగా సంతనూతల పాడు నియోజకవర్గంలో రేషన్ మాఫియా అగడాలు పెరిగిపోయాయని వెల్లడించారు. రాయితీపై అందించే నిత్యావసరాలు గత వైసీపీ ప్రభుత్వం కుదించుకుంటూ వచ్చిందన్నారు. ఇచ్చేది నాలుగు రకాలే అయినప్పటికీ బి య్యం మినహా మిగతావి అరకొరగానే సరఫరా చేసిందని వెల్లడించారు. మధ్యలో కొన్ని నెలలు కంది పప్పు పంపిణీ పూర్తిగా మానేశారని, తర్వాత గోధుమ పిండి సరఫరా కూడా లేకుండా పోయిందని, పంచదార కూడా కొంతమందికే అందేదని గుర్తు చేశారు. ప్రతినెలా 1 నుంచి 17వ తేదీ వరకు వీటిద్వారా సరకులు పంపిణీ చేసినప్పటికీ సమయానికి అందు బాటులో లేని లబ్ధిదారులకు సరకులు అందేవికావని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతా ల్లో కూలి పను లకు వెళ్లిపోవ డంతో సరకులు తీసుకోలేకపోయేవారని పేర్కొన్నారు.

ప్రక్షాళన దిశగా పంపిణీ వ్యవస్థ :-

అయిదేళ్ల వైసీపీ పాలనలో భ్రష్టుపట్టిన ప్రజాపంపిణీ వ్యవస్థను గాడినపెట్టే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందన్నారు. ప్రతినెలా పేదలకు అందించే రేషన్ సరకుల్లో అవకతవకలు, అక్రమాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయనుందన్నారు. ఇప్పటికే తూకాల్లో తేడాలు గుర్తించి సరఫరా నిలిపివేయించి తనిఖీలకు ఆదేశించారని పేర్కొన్నారు. కొత్త ప్రభుత్వంలో ప్రజాపంపిణీ వ్యవస్థ పూర్తిగా గాడిన పడుతుందని, అన్ని సరకులు ప్రతినెలా సక్రమంగా అందుతాయని జనసేన పార్టీ నాగులుప్పలపాడు మండల ఉపాధ్యక్షులు ఊదరగుడి స్టాలిన్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎమ్మార్పీఎస్ నగర అధ్యక్షులుగా ప్రభుదాస్

విశాలాంధ్ర-ఒంగోలు : ఏవన్ గ్రాండ్ ఫంక్షన్ హాల్ నందు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు అయి నటువంటి మందకృష్ణ మాదిగ ఆదేశా నుసారం జిల్లా, మండల, గ్రామ కమిటీల నిర్మాణము ఎమ్మార్పీఎస్ పట్టణ నూతన కమిటీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు ఆదిమూలపు ప్రకాష్ పాల్గొ న్నారు. ఈ కమిటీలో భాగంగా మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఒంగోలు ఎమ్మార్పీఎస్ నగర అధ్యక్షులుగా గుంటూరి ప్రభుదాస్‌ను నియమించటం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతనంగా ఏర్పడినటువంటి నగర అధ్యక్షుడు అయినటువంటి గుంటూరి ప్రభుదాస్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎమ్మార్పీఎస్‌ని జిల్లాల వారీగా మండలాలు వారిగా కమిటీని నియమించుకుంటూ ఎమ్మార్పీఎస్‌ని బలపరచడానికి తనవంతు కృషి చేస్తానని తెలియపరచడం జరిగింది. ఈ పదవి ఇచ్చినందుకు ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అయినటువంటి మందకృష్ణ మాదిగ గారికి కృతజ్ఞతలు తెలియజేయడం ఇంక ఈ కార్యక్రమంలో .పాలడుగు రమేష్ మహజన సోషల్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఆదిమూలపు సందీప్ ఎంఆర్పిఎస్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన రెడ్ క్రాస్ ప్రతినిధులు

విశాలాంధ్ర-ఒంగోలు : రెడ్ క్రాస్ అధ్యక్షులు మరియు కలెక్టర్‌గా భాధ్యతలు తీసుకున్న కలెక్టర్ తమీమ్ అన్సారీయాని రెడ్ క్రాస్ చైర్మన్ ప్రకాష్ బాబు మేనేజింగ్ కమిటీ సభ్యులు వారి ఛాంబర్ లో కలిసి ఆమెను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సంద ర్భంగా ప్రకాశం జిల్లా రెడ్ క్రాస్ నిర్వహిస్తున్న వివిధ ప్రాజెక్టుల వివరాలు తెలియచేసారు. త్వరలో నిర్వహించే మేనేజింగ్ కమిటీ సమావేశానికి అధ్యక్షులైన కలెక్టర్‌ను ఆహ్వానించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ట్రెజరర్ రాఘవ మేనేజింగ్ కమిటీ సభ్యులు ప్రసన్న రాజు మారెళ్ళ సుబ్బారావు శివం శ్రీహరి కోటే శ్వరమ్మ అడ్విన్ సుధాకరరావు శ్రీనివాస్ పాల్గొన్నారు.

సయ్యద్ షహనాజ్‌కు డాక్టరేట్

విశాలాంధ్ర-ఒంగోలు : సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహరాలు సయ్యద్ షహనాజ్‌కు ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసర్చ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ను ప్రదానం చేసింది. గత నెల 29న బెంగళూరులోని యూనివర్సిటీలో జరిగిన కార్యక్ర మంలో షహనాజ్‌కు డాక్టరేట్ ప్రదానం చేసి అవార్డు కింద 52,000 అందజేశారు. డాక్టరేట్ షహనాజ్ ఒంగోలులో సూర్య శ్రీ దివ్య చారిటబుల్ ట్రస్టు ను నిర్వహిస్తున్నారు. ఎంతోమంది దివ్యాంగులకు ఆశ్ర మంలో వసతి కల్పించి వారి బాగోగులను చూసు కుంటున్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో తన భర్త ఫేక్ సర్దార్ భాషతో కలిసి విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వ హిస్తున్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితిలోనూ షహనాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంతో మందికి భోజన వసతి కల్పించారు. ఆమె సేవలను గుర్తించిన యూ నివర్సిటీ గౌరవ డాక్టరేట్ను ప్రదానం చేసింది. షహనాజ్ కు గౌరవ డాక్టరేట్ రావడం పట్ల ఒంగోలులోని ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

అతిసార వ్యాధి నుండి చిన్నారులను రక్షించుకుందాం

విశాలాంధ్ర-దొనకొండ: అతిసార వ్యాధి నుండి బిడ్డలను రక్షించుకుందామంటూ వైద్యురాలు కె.సునీత తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సునీత అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులకు, వైద్య సిబ్బందికి జరిగిన సమావేశంలో సబ్ యూనిట్ అధికారి క్రిష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామాల్లో 5 ఏళ్లల్లోపు చిన్నారులను గుర్తించి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయాలన్నారు. బిడ్డకు 3 లేదా 5 సార్లు నీళ్ళ విరోచనాలు అయినట్లయితే అతిసార వ్యాధిగా గుర్తించి దగ్గరలోని ప్రభుత్వ వైద్యశాలను సందర్శించాలని, 14 రోజుల పాటు జింక్ మాత్రలు వాడి వ్యాధి నివారించవచ్చని తెలిపారు. స్వచ్ఛమైన తాగునీటిని తాగాలని, బహిర్భూమికి వెళ్ళి వచ్చాక చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు. అదే విధంగా డెంగ్యూ వ్యాధిపై జూలై 1 నుండి 31 వరకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, ఎంఈఓ ఎస్.సాంబశివరావు, ఈఓఆర్డీ ప్రసాద్, ఏఓ లక్ష్మీనారాయణ, హెల్త్ సూపర్‌వైజర్ ప్రభావతిదేవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని వెంకటాపురం గ్రామం విపి అగ్రహారం ప్రాథమిక పాఠశాలలో 100 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు ఎంఈఓ ఎస్.సాంబశివరావు చేతులపై బుధవారం పంపిణీ చేశారు. ప్రతి ఏడాది గ్రామానికి చెందిన ఐతా సుబ్బరత్నమ్మ కుమారులు లక్ష్మణరావు, లక్ష్మీనారాయణ, సుబ్బారావు వీటిని సమకూర్చి విద్యార్థులకు అందజేస్తారు. విద్యార్థుల తల్లిదండ్రులు దాతలను అభినందించారు. కార్యక్రమంలో దాత సుబ్బరత్నమ్మ, సర్పంచ్ తోట చెన్నమ్మ, మాజీ ఎంపీటీసీ సుబ్బయ్య, హెచ్ఎం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచమ్మ కరుణించవా....

విశాలాంధ్ర-కొమరోలు : సర్పంచమ్మ మమ్మల్ని కరుణించవా అమ్మా అంటూ పారిశుద్ధ్య కార్మికులు బుధవారం తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ సర్పంచమ్మా మీరు కానీ మీ మామ కానీ చెప్పిన పనల్లా చేశామ. మేము చేయకూడని పనులన్నీ చేశాము మమ్మల్ని కరుణించమ్మా.. ఇది కొమరోలు గ్రామ పంచాయితీ స్వచ్ఛ భారత్ కార్మికుల ఆవేదన.. 30 నెలలుగా వేతనాలు ఆపేసిన గ్రామ సర్పంచ్‌కు ఎలాంటి కష్టం లేకుండా రోజులు గడుస్తూ ఉండవచ్చు. కానీ పారిశుధ్య కార్మికులకు 5 వేళ్ళు నోట్లోకి వెళ్ళాలి అంటే వాళ్ళు కష్టం చేస్తేనే.. ఇలాంటి కష్టాన్ని కూడా పంచాయితీలో నిధులు లేవంటూ మాట దాటవేస్తున్నారే.. ఆ కష్టాన్ని కూడా సొమ్ము చేసుకుంటున్నారే.. 15వ ఆర్థిక సంఘం నిధులు ఏమయ్యాయి?, గ్రామ పంచాయితీలో ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్న పన్నులు ఏమయ్యాయి? సర్పంచమ్మా ఒక్కసారి కారుణించమ్మా.. 1 కాదు.. 2 కాదు 30 నెలల జీతాలమ్మా.. కరుణించవా అంటూ వేడుకుంటున్నారు.

పడకేసిన పారిశుధ్యం

◈ మురుగుతో పొంగిపొర్లుతున్న కాలువలు
◈ దుర్గంధం వెదజల్లడంతో ప్రజలు గగ్గోలు

విశాలాంధ్ర-టంగుటూరు: టంగుటూరు నార్త్ బీసీ కాలనీలో పారిశుద్ధ్యం పడకేసింది. డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే పేరుకు పోయి మురుగునీరు రోడ్లపై పైకి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సీజనల్ వ్యాధులు, డయేరియా పట్ల జిల్లా ఉన్నతాధికారులు ప్రచారం చేసి వెళ్తున్నారు పంచాయతీ సిబ్బంది మాత్రం పారిశుద్ధ్య పనుల వైపు కన్నెత్తి చూడటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. స్థానిక నార్త్ బీసీ కాలనీలో నాలుగవ సచివాలయం వద్ద కాలువలో మురుగు చేరుకొని దోమలకు ఆవాసాలుగా మారాయి. సచివాలయం ప్రాంగణంలోని 104 మెడికల్ క్యాంపులను నిర్వహిస్తూ ఉంటారు. మెడికల్ క్యాంపు వద్దకు వచ్చిన వృద్ధులు గర్భిణీలు, దుర్గంధం భరించలేక తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారు. సాయంత్రం వేళలో దోమల బెడద ఎక్కువగా ఉంటుందని మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడంతో కాలనీలో జ్వరాలు కూడా ప్రబలుతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో వర్షపు నీరు కూడా కాలువల ద్వారా ప్రవహించడానికి వీలు లేకుండా కాలువలలో వ్యర్థ పదార్థాలు పేరుకుపోయి ఉన్నాయని అధికారులు వెంటనే స్పందించి నార్త్ బీసీ కాలనీలో కాలువలను బాగు చేయాలని వేడుకుంటున్నారు.

విద్యుత్ కనెక్షన్ కోసం టవర్ ఎక్కిన యువకుడు

పోలీసులు, ప్రజా సంఘాల రావటంతో కథ సుఖాంతం

విశాలాంధ్ర-టంగుటూరు : విద్యుత్ బకాయిలు చెల్లించినప్పటికీ విద్యుత్ కనెక్షన్ ఇవ్వకుండా ఎనిమిది నెలలుగా విద్యుత్ కార్యాలయం చుట్టూ తిరిగి మనస్తాపం చెంది జమ్ములపాలెం గ్రామం బిల్లా హరి బాబు అనే వ్యక్తి వాతావరణ శాఖ టవర్ ఎక్కి నిరసన తెలియజేసిన ఘటన బుధవారం టంగుటూరు విద్యుత్ శాఖ కార్యాలయం ఆవరణలో చోటుచేసుకుంది. ఉదయం 10 గంటలకు టవర్ ఎక్కి తనకు విద్యుత్ కనెక్షన్ పునరుద్ధరించాలని లేకుంటే టవర్ దిగేది లేదని హెచ్చరించాడు. విద్యుత్ శాఖ ఉద్యోగులు రూరల్ ఏఈకి తెలియజేయగా తాను మంత్రి వద్ద ఉన్నానని రావడం కుదరదని చరవాణిలో బదులిచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న ప్రజా సంఘాల నాయకులు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని బాధితుడికి నచ్చ జెప్పే ప్రయత్నం చేశారు. పోలీసులు చొరవ తీసుకొని ఏఈని చరవాణిలో సంప్రదించగా అండర్ టేకింగ్ లెటర్ ఇస్తే కనెక్షన్ పునరుద్ధరిస్తామని తెలియజేయడంతో పోలీసులు ప్రజాసంఘాల నాయకులు బాధితుడికి హామీ ఇవ్వడంతో క్రిందకు వచ్చాడు దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. బాధితుడి కథనం మేరకు తన తండ్రి పేరు మీద ఉన్న విద్యుత్ కనెక్షన్ బకాయిలు పెండింగ్ కారణముగా విద్యుత్ కనెక్షన్ ను నిలిపివేశారు. కొంతమంది రాజకీయ నాయకులు కక్షదారుల మాటలకు ప్రలోభ పడిన టంగుటూరు రూరల్ ఎలక్ట్రికల్ ఏఈ తనపై కక్ష సాధిస్తూ విద్యుత్ కనెక్షన్ పునరుద్ధరించలేదని తెలిపాడు. దీంతో ఒంగోలు డిఈ కార్యాలయంలో సంప్రదించగా బకాయి చెల్లిస్తే కనెక్షన్ పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు, 5000 రూపాయల బకాయి చెల్లించిన టంగుటూరు ఏఈ కనెక్షన్ ఇవ్వకుండా కార్యాలయానికి వెళితే దురుసుగా ప్రవర్తించేవాడని వాపోయాడు. కనెక్షన్ ఎవరి పేరు మీద ఉందో వారు వస్తే విద్యుత్ కనెక్షన్ ను పునరుద్ధరిస్తామని తెలియజేయడంతో మా తండ్రి మరణించారని చెప్పినప్పటికీ ఆయన మీ తండ్రి అని గ్యారెంటీ ఏంటని ప్రశ్నించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో కరెంటు లేకపోవడంతో రాత్రులు పిల్లలు నిద్రపోవడం లేదు పాములు వంటి కీటకాలు రోజు ఇంటిలోకి చొరబడుతున్నాయని బాధితుడు తెలియజేశాడు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురై టవర్ ఎక్కి నిరసన తెలియజేశానని అన్నారు. అయితే విద్యుత్ శాఖ రూరల్ ఏఈ చంద్రశేఖర్ వారికి స్థలం వివాదం కోర్టులో ఉండటంతో అండర్ టేకింగ్ లెటర్ అడిగామని వివరణ ఇచ్చారు.

ఆయుర్వేద వైద్యాన్ని సద్వినియోగం చేసుకోండి

ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా ఉపాధ్యాయుడు బి యస్ నారాయణరెడ్డి

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని మోటు గిద్దలూరు మండలం సంజీవరావుపేట, గిద్దలూరు పట్టణానందు డాక్టర్స్ డే పురస్కరించుకొని బుధవారం ప్రభుత్వ ప్రైవేటు వైద్యులను స్వాతంత్ర్య సమర యోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి భారతరత్న ఇవ్వాలనే ప్రచారంలో భాగంగా వారి చిత్రపటము శాలువాతో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ సంఘ సేవకులు బి యస్ నారాయణరెడ్డి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు ఘనంగా సత్కరించారు. అనంతరం బి యస్ నారాయణరెడ్డి, ఏం శ్రీకాంత్ మాట్లాడుతూ డాక్టర్ బిధాన్ చంద్రరాయి జయంతి 1న ఆయన పేరు మీద వైద్య దినోత్సవంగా పిలుచుకోవడం జరుగుతుందన్నారు. అత్యంత వైభవంగా ఆయన జయంతిని దేశవ్యాప్తంగా వైద్యులు పండుగలాగా జరుపుకునే టువంటి రోజున్నారు. కొమరోలు మండలం తాటిచెర్ల మోటు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ సతీష్ బాబు ఎండి గిద్దలూరు ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రి పంటి డాక్టర్ అబ్దుల్, సంజీవరావుపేట డాక్టర్ సుమ యా, రామరత్న ఆసుపత్రి యజమాని డాక్టర్ కిరణ్ కుమార్ ఎంఎస్‌లను స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటం దుశాలువాతో సత్కరించారు. చిన్ని సేవా సంస్థ వ్యవస్థాపకులు మాగులూరి శ్రీకాంత్ భారతీయ జనతా పార్టీ గిద్ద లూరు రూరల్ మండల అధ్యక్షులు,సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

బేస్తవారిపేటలో గోమాతకు సీమంతం

విశాలాంధ్ర-బేస్తవారిపేట : బేస్తవారపేట మండల కేంద్రంలోని ఆర్కే నగర్ జంక్షన్ నక్కా వెంగయ్య హౌసింగ్ కాలనీలో ఇమ్మడి గిరిబాబు గోమాతను పెంచుకుంటు న్నారు. ఈ నేపథ్యంలో ఆ గోమాత గర్భం దాల్చింది. 9వ నెల గర్భం కావడంతో కుటుంబ సభ్యులు, కాలనీవాసులందరూ కలిసి ఆ గోమాతకు అంగరంగ వైభవంగా పసుపు, కుంకుమ చీర, అంక్షితలతో సంతోషంగా సీమంతం చేశారు. ఈ సందర్భంగా అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని వారు గోమాతను వేడుకున్నారు.

పిచ్చి చెట్లు తొలగింపు

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు నుంచి గిద్దలూరు కి వెళ్లే రహదారిలో ముక్తాపురం రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న పారం చెట్లు పిచ్చి మొక్కలను బుధవారం తొలగించినట్లు దివ్య హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లొక్కు శరత్ బాబు తెలిపారు. ఇక్కడ తరచూ ప్రమాదాలు జరుగుచున్న నేపథ్యంలో బుధవారం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్య హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లొక్కు.శరత్ బాబు ముక్తాపురం గ్రామ సర్పంచ్ రమణారెడ్డి కారుమంచి చిన్న పీరయ్య రామ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ హాస్టళ్ల సమస్యలు పరిష్కరించండి: కేసన

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంక్షేమ శాఖ నిర్వహించుచన్న హాస్టల్స్ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, యువజన రాష్ట్ర అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్, జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కొండయ్యకి ధన్యవాదాలు

విశాలాంధ్ర - చీరాల : ఈపురుపాలెం గ్రామ పంచాయతీలో కొద్దిరోజుల క్రితం జరిగిన అత్యాచారం, హత్య ఘటనలో సదరు బాలిక కుటుంబానికి సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు తీసుకుని వారికి అన్నీ విధాలుగా అండగా ఉన్న మా పెద్దన్న చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్యకి చీరాల నియోజకవర్గ జనసేన పార్టీ వీరమహిళల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కొండయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఏ ఆడపిల్ల గౌరవానికి అవమానం జరిగేలా వ్యవహరించిన వారు ఎంతటి వ్యక్తులైనా సత్వరమే చర్యలు తీసుకుంటామని, తప్పు చేసిన దోషులను ఏమాత్రం ఉపేక్షించేదిలేదని అన్నారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అన్ని

విధాలా ఆదుకుంటామని నేర స్వభావం కలిగిన వ్యక్తులను అదుపులో ఉంచుతామని చీరాల నియోజకవర్గాన్ని శాంతి యుతంగా ఉండేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీర మహిళలు వి.భాగ్యలక్ష్మి, వై.నాగలక్ష్మి, కాళికా కే.శిరీష, బి.ప్రియ, చీరాల నియోజకవర్గం చేనేత విభాగ ఉపాధ్యక్షురాలు బూడిద సౌజన్య, జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా చేనేత వికాసవిభాగ ఉపాధ్యక్షులు పింజల సంతోష్ కుమార్, బూడిద వరం, జనసేనపార్టీ మైనార్టీ నాయకులు షేక్ బాషా, షేక్ కాలేషా తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు సత్కారం

విశాలాంధ్ర - వేమూరు : ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో బాపట్ల జిల్లాలో వేమూరు మండలం ప్రథమ స్థానంలో నిలిచినందుకు గాను వేమూరు మండల పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఎంపీడీవో శేషగిరిరావును బుధవారం ఘనంగా సత్కరించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో తొలి రోజునే 96 శాతానికి పైగా పంపిణీ చేసి వేమూరు మండలం బాపట్ల జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. అదేవిధంగా మండలంలో వరహాపురం గ్రామపంచాయతీ తొలి రోజున 100 శాతం పంపిణీ పూర్తయినందున పంచాయతీ కార్యదర్శి సునీతను సత్కరించి అభినందించారు.

పేద రైతులను ఆదుకోవాలి

జనతాదళ్ ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తాత సాయిబాబా వినతి

విశాలాంధ్ర - రేపల్లె : సర్వేస్ నెంబర్ 271/ఏ ఈనామ్ భూములను రద్దుచేసి పేద రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ జనతాదళ్ ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తాతా సాయిబాబా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు .1977 సంవత్సరంలో సర్వహక్కులుతో కూడిన బ్రాహ్మణ రైతురీత్యా భూమిని అప్పట్లో పేద రైతులు కొనుక్కోవడం జరిగిందని 50 సంవత్సరాల భూమిశిస్తూ, పాస్ పుస్తకాలు, ఉన్నప్పటికీ మరొక బ్రాహ్మణ సంఘం అడ్డు తగిలి దేవాదాయ శాఖకు తప్పుడు కాగితాలు సృష్టించి ఇవ్వడం జరిగిందని ఆయన ఆరోపించారు. ఎండోమెంట్ డిపార్ట్మెంట్లో ఒక అధికారి ఆ భూమి రిజిస్టర్ బదలాయింపు ఉన్నదని, అడ్డుపెట్టి పేద రైతులను నానా ఇబ్బందులకు గురి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కావున నూతనంగా వచ్చిన ప్రభుత్వం అందున రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ బాధ్యతలు స్వీకరించడం అభినందనీయమని, రెవిన్యూ సమస్యను పరిష్కరించి పేద రైతులను ఆదుకోవాలని వారికి తగు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సాయిబాబా కోరారు.

నగరం ఇన్‌ఛార్జి ఎంఈఓగా లాజర్

విశాలాంధ్ర - నిజాంపట్నం : నగరం మండలం ఇంచార్జ్ మండల విద్యాశాఖ అధికారిగా పులి లాజర్ బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన కె.హరిబాబు ఇటీవల పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో ప్రస్తుతం చెరుకుపల్లి మండల విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న పులి లాజర్ ఇన్చార్జి మండల విద్యాశాఖ అధికారిగా బుధవారం బాధ్యతలు చేపట్టారు.

ఈయన చెరుకుపల్లి మండలంలో సుదీర్ఘకాలంగా ప్రధానోపాధ్యాయులుగా పని చేశారు. ప్రస్తుతం విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్నారు. సౌమ్యుడిగా, వివాదరహితుడుగా, అంకితభావంతో పనిచేసే అధికారిగా లాజర్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన లాజర్‌కు ఉపాధ్యాయ సంఘాలు, మండలంలోని ఉపాధ్యాయులు, విద్యా శాఖ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల : స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఫస్ట్ ఇయర్ డిగ్రీలోనికి ఫస్ట్ ఫేస్ అడ్మిషన్ దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎంవి రమణారావు తెలియజేశారు. మంగళవారం స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎంవి రమణారావు మాట్లాడుతూ కళాశాలలో బీఎస్సీ గణితం, బోటనీ కోర్సులు, బీకాంలో కంప్యూటర్ అప్లికేషన్స్, బిఏలో హిస్టరీ కోర్సులు అందుబాటులో ఉన్నవయన్నారు. దరఖాస్తులు ఆన్‌లైన్‌లో ఉచితంగా చేస్తామని, బీసీ విద్యార్థినులు రూ.300, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.200, ఓసి ఇతర విద్యార్థినులు రూ.400లను ఆన్‌లైన్‌లో చెల్లించ వలసి ఉంటుందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించుటకు ఆఖరి తేదీ జూలై 10, తదుపరి వెబ్ ఆప్షన్స్ పెట్టుకొనుటకు ఆఖరి తేదీ జూలై 15 తరగతులు జూలై 20 నుండి ప్రారంభమవుతాయని, ఇతర వివరాలకు నెంబరు 9292058594 ను సంప్రదించాలని కోరారు.

మహా పాదయాత్రకు సంఘీ భావం

విశాలాంధ్ర - బాపట్ల : ఆపదలో ఉన్నఆంధ్ర రాష్ట్రాన్ని రక్షించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అవ్వాలని కోరుతూ కొల్లూరు గ్రామం నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం వరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కనగాల మధుసూదన్ ప్రసాద్ కొల్లూరు నుంచి తిరుపతికి విజయోత్సవ మహా పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా బుధవారం పాదయాత్ర కమ్మ జనసేవ సమితి కళ్యాణమండపం చేరుకున్నది. తెలుగుదేశం నాయకులు మహిళలు పాదయాత్ర వద్దకు చేరుకొని శాసనసభ్యులు వేగేసన నరేంద్ర వర్మ మధుసూదన్ ప్రసాద్‌ను సత్కరించారు. బాపట్ల నుండి అల్లూరి సురేష్ వర్మ, నర్రావుల గోపీ, వెంకట్రావు పాదయాత్రలో

పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పు లనేని శ్రీనివాసరావు, ఆర్.వెంకటేశ్వర్లు, ఇ. హరిబాబు, మానం భద్రయ్య, కొల్ల శ్రీనివాసరావు పల్లం సరోజిని, మద్దాల ఏడుకొండలు, కూనపు రెడ్డి శ్రీనివాసరావు, జిట్టా శ్రీనివాస రావు, భోగి రెడ్డి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - కొరిశపాడు : మండలంలోని రావినూతల గ్రామానికి చెందిన మోపర్తి బసవయ్య (47) కుటుంబ కలహాలతో భార్య భర్తల మధ్య వివాదం కారణంగా మనస్థాపానికి గురై పురుగుల మందు త్రాగి బెల్లం వారికుంట చెరువు వద్ద మంగళవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి కావమ్మ ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ఖండించిన బీజేపీ యువమోర్చా

ప్రకాశం జిల్లా అధ్యక్షులు పువ్వాడి దామోదర్

విశాలాంధ్ర-ఒంగోలు : పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ నాటకీయంగా మాటల దాడికి పాల్పడ్డారని బీజేపీ యువమోర్చా ప్రకాశం జిల్లా అధ్యక్షులు పువ్వాడ దామోదర్ అన్నారు. వేలాది మంది సిక్కుల ఊచకోతకు కారణం కాంగ్రెస్ పార్టీనే, అలాంటిది దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా కాంగ్రెస్ కపట నాటకాలు మానుకోవాలన్నారు. హిందు సమాజం ఎప్పుడు శాంతి మార్గంలోనే ఉందన్నారు. విపక్ష హోదాలో రాహుల్ తనని తాను నిరూపించుకునే భ్రమలో ఉన్నారని ఆయన అన్నారు.. ఈ జోష్‌లో హిందువులు హింసా ప్రవృత్తి గలవారని వ్యాఖ్యానించారు. ధర్మప్రచారంలోనే గాని తిరిగి ధర్మం లోకి తీసుకువచ్చే సమయంలోను హింసా మార్గంలో నడవలేదు యావత్ భారతదేశ ప్రజలకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని దామోదర్ డిమాండ్ చేశారు. ఈ మాటలతో హిందువులపై కాంగ్రెస్ వైఖరి ఏంటో తెలిసింది అన్నారు.

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర - రేపల్లె : కుళాయిలకు ట్యాపులు లేకుండా నీరు వృధా అవుతున్నాయని విశాలాంధ్ర పత్రిలో వార్తను ప్రచురించాం. ఈ నేపధ్యంలో రేపల్లె మున్సిపల్ ఇంజినీరింగ్ శాఖ అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన త్రాగు నీటిని కుళాయిల ద్వారా వృధాగా పోతున్న జలాలను అరికట్టేందుకు పబ్లిక్ కుళాయిలకు ట్యాపులు బిగించారు. దీంతో నీటి వృధాను అరికట్టిన అధికారులకు పట్టణ ప్రజలు ధన్యవాదాలు చెబుతూ విశాలాంధ్ర దినపత్రికలో వచ్చిన వార్తకు పాఠకులు, పట్టణ ప్రజలు అభినందనలు తెలిపారు.

మంత్రిని కలిసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి

విశాలాంధ్ర-తెనాలి: రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ కొర్ర విజయలక్ష్మి మంత్రి కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైద్య శాఖకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించి జిల్లాలో ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని మంత్రి సూచించారు. జిల్లా డీపీఎంయూ డాక్టర్ చుక్కా రత్న మన్మోహన్, జిల్లా ఉపవైద్యారోగ్య శాఖాధికారిణి డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ వేముల ప్రియాంక, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ హనీఫ్, డాక్టర్ మౌనిక కుమార్, డాక్టర్ బీబీ జాన్, డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ మహిత, డాక్టర్ దేవికా వాణి, డాక్టర్ కిషోర్ కుమార్, అసిస్టెంట్ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర రెడ్డి, ఆరోగ్యవిస్తరణాధికారి అందే బాలచంద్ర మౌళి, అధికారులు శ్రీకాంత్, ఉమాకాంత్, వంగల పున్నారెడ్డి, వి.రవికుమార్ తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

ఐటీఐ ప్రవేశానికి 2వ విడత దరఖాస్తులకు ఆహ్వానం

విశాలాంధ్ర-మాచర్ల : ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కళాశాలల్లో 2024-25 సంవత్సరానికి రెండవ విడత అడ్మిషన్ల కోసం దరఖాస్తులు కోరనున్నట్లు పల్నాడు జిల్లా కన్వీనర్, ఆర్ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్‌వీ ప్రసాద్ బాబు కోరారు. బుధవారం ప్రసాద్ బాబు మాట్లాడుతూ దరఖాస్తులకు ఐటి.ఏపీ.జీవోవి.ఇన్ వెబ్‌సైట్ అందుబాటులో ఉందని, ఈ నెల 27వ తేదీ సాయంత్రం గంటల లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉందన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 25వ తేదీ లోపు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలకు రావలసి ఉందన్నారు. అభ్యర్థులకు 27, 28వ తేదీలలో కౌన్సిలింగ్ జరుగుతుందని ప్రిన్సిపాల్ ప్రసాద్ బాబు పేర్కొన్నారు.

సాహిత్యరంగ నామినేటెడ్ పదవులలో

అనుభవం ఉన్నవారినే నియమించాలి

విశాలాంధ్ర-గుంటూరు : కొత్తగా ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాహిత్యరంగానికి సంబంధించి త్వరలో భర్తీ చేయనున్న నామినేటెడ్ పదవులను ఆయా శాఖల్లో అనుభవం ఉన్నవారినే ఎంపిక చేయాలని ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరింది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, తెలుగు అకాడమి, అధికార భాషా సంఘం, గ్రంథాలయ పరిషత్ తదితర సాహిత్యరంగానికి చెందిన శాఖల్లో నియమించే రాష్ట్ర ఛైర్మన్లు, జిల్లా ఛైర్మన్లు, సభ్యులను సాహిత్యేతరులతో కాకుండా ఆయా రంగాల్లో జాతీయ స్థాయిలో విశేష అనుభవం ఉన్నవారినే ఎన్నుకోవాలని ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం సూచించింది. అలాగే కవులు, రచయితలు, కళాకారులకు ఇచ్చే ఉగాది పురస్కారాలు, కళారత్నా అవార్డులు ఇవ్వడం కొనసాగించాలని, గత ప్రభుత్వం వీటిని విస్మరించడం వల్ల సాహిత్యరంగంలో నిరుత్సాహం నెలకొందని తెలిపింది. గత ప్రభుత్వం కవులు, రచయితులు, ప్రచురణకర్తల నుంచి జిల్లా గ్రంథాలయ సంస్థలు పుస్తకాలు కొనుగోలు చేసాయని, కానీ రెండున్నర సంవత్సరాలు గడిచినా కొన్ని జిల్లా సంస్థల నుంచి లక్షలాది రూపాయల బిల్లులకు సొమ్ము విడుదల జరగలేదని, ఈ ప్రభుత్వం దీని తాలూకా సొమ్మును వెంటనే విడుదల చేయడంతో పాటు కొత్త పుస్తకాలు కొనుగోలు ప్రక్రియకు శ్రద్ధ చూపాలని సంబంధిత మంత్రిని విజ్ఞప్తి చేసింది. కవులు, రచయితల పుస్తకాలు ప్రచురించుకునేందుకు గతంలో లాగే భాషా సంస్కృతిక శాఖా ద్వారా ఆర్థిక సహాయం అందించేలా కృషి చేయాలని, అలాగే సాహిత్యరంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సంఘం కోరింది.

మొక్కులు తీర్చుకునేందుకు తిరుపతికి అమరావతి రైతులు

విశాలాంధ్ర-తుళ్లూరు : అమరావతి రైతులు తుళ్ళూరు నుంచి తిరుమల దేవస్థానం వరకు మొక్కులు తీర్చుకోవడానికి బయలు దేరారు. సుమారు 120 మంది అమరావతి రైతులు మహిళలు వెళ్ళారు. ముందుగా తుళ్ళూరులోని శివాలయం, సాయిబాబా, అయ్యప్ప స్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించారు. రైతుల తిరుమల యాత్ర బస్సులను ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. దనేకుల సుబ్బారావు, దామినేని శ్రీనివాసరావు, కాటా అప్పారావు, బెంగులూరు సాంబశివరావు, జేఏసీ సభ్యులు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి

జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ

విశాలాంధ్ర - గుంటూరు : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అన్నారు. బుధవారం పొన్నూరు మండలం మామిళ్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్ వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, మధ్యాహ్న భోజనం తయారు చేసిన కిచెన్‌ను పరిశీలించారు. విద్యార్థులకు వండిన భోజన నాణ్యతను స్వయంగా తిని కూర లోని కూరగాయలు మరింతగా ఉడికించి ఉంటే బాగుండేదన్నారు. అదేవిధంగా స్కూల్‌లోని 5వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులతో మమేకమై జిల్లా కలెక్టర్ టీచర్‌గా మారి కొంత సమయం వారితో ముచ్చటించారు. ఇంగ్లీష్ పాఠ్యపుస్తకం చదవటంలో విద్యార్థికి ఉన్న ప్రతిభను పరిశీలించారు. 5వ తరగతి విద్యార్థి ఇంగ్లీష్ పాఠ్యాంశాన్ని చదివిన అనంతరం దాని అర్థాన్ని వివరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

అందుకు విద్యార్థి అర్థాన్ని వివరించ చలేకపోవడంతో ఇంగ్లీష్ పాఠాన్ని చదవటంతో పాటు వాటి అర్థాన్ని కూడా తెలుసుకోవాలని సూచించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి అంగన్‌వాడీలో ఉన్న చిన్నారులతో ముచ్చటించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల ఉన్నతికి అన్ని విధాల సౌకర్యాలు అందిస్తున్న కార్పొరేట్ స్థాయి విద్యార్థుల లాగా వారికి మంచి ఫ్యాకల్టీ అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై పూర్తిగా ఉందన్నారు. విద్యార్థు లకు ఇంకనూ అందించాల్సిన షూలను తెప్పించి అందించాలని మండల విద్యాశాఖాధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్, పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ సత్యనారాయణ, ప్రత్యేక అధికారి గ్రౌండ్ వాటర్ డీడీ వందనం, డీఈఓ శైలజ, సమగ్ర శిక్ష అడిషనల్ కో ఆర్డినేటర్ విజయలక్ష్మీ, మామిళ్లపల్లి గ్రామం సర్పంచ్ జాలాది యానాదిరావు, ఎంఈఓలు ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, మండల అధికారులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

విశాలాంధ్ర - అమరావతి : పెదకూరపాడు నియోజకవర్గాన్ని ఉత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తానని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. బుధవారం ఆయన అమరావతి మండలంలోని అధికారులతో కలిసి నియోజకవర్గంలో పర్యటించారు. ఆర్‌అండ్‌బి అధికారులతో కలిసి బ్రిడ్జిలు, రోడ్లను పరిశీలించి వాటిపై అధికారులను నివేదిక కోరారు. నియోజకవర్గ పరిధిలో రోడ్ల మరమ్మత్తులు, నిర్మాణంలో ఉన్నవి, నిర్మించాల్సిన బ్రిడ్జిలు త్వరితగతిన పూర్తిచేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను కోరారు. అనంతరం అర్‌అండ్‌బి మంత్రిని కలిసి నియోజకవర్గ రోడ్ల మరమత్తుల నిమిత్తం నిధులు విడుదల చేయాలని వినతిపత్రం అందించారు. అనంతరం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ ఏ ప్రాంత అభివృద్ధికైనా తొలి మెట్టు రోడ్ల నిర్మాణం అన్నారు. ఏ ప్రాంతమైనా వ్యవసాయ, వాణిజ్య, వ్యాపార పరంగా అభివృద్ధి చెందాలంటే రోడ్లు ప్రముఖ పాత్ర పోషిస్తాయన్నారు. అందుకే తమ నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదర్శంతో మొట్టమొదటిగా రోడ్ల నిర్మాణంపై దృష్టి పెట్టారన్నారు.

త్వరలో అధికారులందరితో సమీక్ష సమావేశాలు నిర్వహించి దశల వారీగా అని రంగాల అభివృద్ధిపై దృష్టి సారిస్తామన్నారు.

వెండితెర ఘటోత్కచుడు ఎస్వీ రంగారావు



విశాలాంధ్ర - గుంటూరు : భారతీయ సినీ చరిత్రలో నిలిచి పోయే దిగ్గజ నటులలో ఎస్వీ రంగారావు ఒకరు అని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. ఎస్వీ రంగారావు జయంతిని పురస్కరించుకుని తెలగ అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో కాపు హాస్టల్‌లో నిర్వహించిన ఎస్వీ రంగారావు జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ వెండితెర మీద నవరసాలు అత్యద్భుతంగా పండించిన గొప్ప నటుడన్నారు. జానపదాలు, పౌరాణికాలు, చారిత్రాత్మకాలు, సాంఘికాలు అన్ని రకాల సినిమాల్లో నటించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బలిశెట్టి విజయ్, రేపల్లె నవీన్, సోడా శివరాం, శేషం సుబ్బారావు, కిరణ్, మాదాసు బలరాం, గోపి, అరిగల రవి, చిల్లర భాస్కర, హాస్టల్ వార్డెన్ రోహిత్ పాల్గొన్నారు.

విత్తన తయారీ కేంద్రాల తనిఖీ

విశాలాంధ్ర - రెంటచింతల: రెంటచింతల మిర్చి విత్తన తయారీ కేంద్రాన్ని పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి బుధవారం తనిఖీ చేశారు. మిర్చికాయల నుండి విత్తనాలు తీయటం, విత్తనాలను వేరు చేయు విధానాలను పరిశీలించారు. మొలకశాతం రికార్డులను తనిఖీ చేశారు. తనిఖీలలో రవికుమార్, బ్రహ్మారెడ్డి, బ్రహ్మయ్య తదితరులున్నారు.

రాజీనామా చేసిన వలంటీర్లకు మద్దతు

విశాలాంధ్ర-చిలకలూరిపేట : గతంలో రాజీనామా చేసిన వలంటీర్ల ఉద్యమానికి మద్దతునిస్తున్నట్లు కమ్యూనిస్టు ఇండియా జాతీయ కార్యదర్శి తోట సంగమేశ్వర రావు (సంగమ్) తెలిపారు. సెక్షన్ 30, సెక్షన్ 144 పేరుతో వలంటీర్ల ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం ప్రభుత్వానికి తగదన్నారు. ముఖ్యమంత్రి లేదా సంబంధిత శాఖ మంత్రిని కలిసి వారి విజ్ఞాపనను తెలియపరచుకునే అవకాశం కల్పించడం ప్రభుత్వం బాధ్యత అన్నారు. వలంటీర్లు తమ పార్టీ వారు కాదన్నట్లు ప్రభుత్వంలో ఉన్నవారు ఆలోచిస్తున్నారని ప్రభుత్వం పార్టీ వేరన్న విషయాన్ని గుర్తుంచుకోవటం అవసరమని ఆయన అన్నారు. పార్టీకి ప్రభుత్వానికి మధ్య తేడా లేకుండా పోయిన నేపథ్యంలో ఉద్యమానికి సిద్ధపడ్డ వలంటీర్లు తమ విజ్ఞాపనను గవర్నర్‌కు తెలియపరిచే మార్గం చూడాలని ఆ వైపుగా ఆలోచించాలని రాజకీయాలకు సంబంధం లేని ఏ రాజకీయ పార్టీలో సభ్యత్వం కూడా ఉండకూడని పదవి గవర్నర్ అని పైగా గవర్నర్ రాష్ట్ర అధినేత అని ప్రథమ పౌరుడని కనక తమ విజ్ఞాపనను గవర్నర్‌కు తెలియపరిచే దిశగా గవర్నర్ భవన్‌వైపు తమ పాదాలు కదపాలని ఆయన అన్నారు.

'కన్నా'ను పరామర్శించిన ఎమ్మెల్యే జూలకంటి

విశాలాంధ్ర-మాచర్ల : ఇటీవల కుడిచేతికి గాయమై శస్త్రచికిత్స చేయించుకున్న మాజీ మంత్రి, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి బుధవారం పరామర్శించారు. గుంటూరులోని కన్నా నివాసానికి చేరుకుని ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి మాజీ మంత్రి కన్నాను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయా నియోజకవర్గాల్లో సమస్యలు, చేపట్టనున్న పలు అభివృద్ధి పనులపై చర్చించుకున్నారు.

10 సెంట్ల స్థలాన్ని కబ్జా.. ఆపై బెదిరింపులు

పామూరు సెయింట్ మార్క్స్ స్కూల్ ప్రిన్సిపల్, ఫాస్టర్ జోషఫ్ పై చర్యలు తీసుకోండి

ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి తాళ్లూరి విజయ కుమార్

విశాలాంధ్ర - ఒంగోలు : పామూరు పట్టణంలోని సెయింట్ మార్క్స్ స్కూల్ పక్కన సర్వే నం. 205/4.206/4లో ఉన్న తెనాలి అన్నమ్మకు సంబంధించిన 10 సెంట్ల స్థలాన్ని స్కూల్ ప్రిన్సిపల్ జయ కుమార్, పాస్టర్ జోషప్లు కలిసి కబ్జా చేయాలని చూస్తున్నారని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఎస్) రాష్ట్ర అధికార ప్రతినిధి తాళ్లూరి విజయ కుమార్ ఆరోపించారు. స్థలం వద్దకు వెళ్లిన అన్నమ్మ కోడలు జయ, మనవరాలు జ్యోతిర్మయిలపై స్కూల్ ప్రిన్సిపల్ దౌర్జన్యానికి దిగుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని బుధవారం పత్రికా ప్రకటన ద్వారా ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నమ్మ బ్రతికి ఉన్నప్పుడు ఆ స్థలాన్ని తెలుగు బాఫిస్టు చర్చికి వ్రాసి ఇచ్చారని, దొంగ కాగితం పుట్టించి దాని ఆధారంగా ఆ స్థలంలో చర్చిని నిర్మించాలని ప్రయత్నించిన ఫాస్టర్ జోషప్ను అప్పుడు స్థానిక ప్రజలు అడ్డుకున్నారు. ఆ స్థలాన్ని ఎలగైనా కబ్జా చేయాలనే ఆలోచనలతో స్కూల్ ప్రిన్సిపల్ జయ కుమార్ పన్నాగం పన్నారు. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న అన్నమ్మ కుమారుడు బాబురావు 2015 సంవత్సరంలో ఆ స్థలం వద్దకు వెళ్లిన ఆయన్ను స్కూల్ ప్రిన్సిపల్ జయ కుమార్ భయభ్రాంతులకు గురి చేసి అక్కడ మండి పంపించి వేశారని తెలిపారు. బాబురావు వద్ద ఉన్న ఆధారాలను కూడా లాక్కొని కొట్టి తరిమేశారు. అప్పటి నుండి ఆ స్థలాన్ని సెయింట్ మార్క్స్ స్కూల్ వారు వాడుకుంటున్నారు. కబ్జాకు గురౌతున్న మాకు సంబంధించిన స్థలాన్ని ఇప్పించాల్సిందిగా తహశీల్దార్కు అన్నమ్మ కోడలు, మనవరాలు ఫిర్యాదు చేశారు. కాని ఎలాంటి స్పందన లేదు. బుధవారం స్కూల్ వద్దకు వెళ్లిన వారిపై స్కూల్ సిబ్బంది దాడికి ప్రయత్నించడం సిగ్గు చేటన్నారు. విద్యా బుద్ధులు చెప్పాల్సిన ప్రిన్సిపల్ స్థలాలను కబ్జా చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రిన్సిపల్ జయ కుమార్, రొడ్డా జోషఫ్ నుండి బాధితులు అన్నమ్మ కోడలు, మనవరాలుకు ప్రాణ హాని ఉందని, పోలీసులు రక్షణ కల్పించాల్సిందిగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పక్షాన కోరారు. విచారణ చేపట్టిన ఆ స్థలాన్ని హక్కుదారులైన అన్నమ్మ కోడలు జయ, మనవరాలు జ్యోతిర్మయిలకు ఇప్పించాల్సిందిగా విజయ కుమార్ ఉన్నతాధికారులను కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే క్రమశిక్షణ

విద్యాశాఖ అధికారి రాజశేఖర్‌రెడ్డి

విశాలాంధ్ర - త్రిపురాంతకం : ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులలో క్రమశిక్షణ అలవాటు అవుతుందని విద్యాశాఖ అధికారి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. త్రిపురాంతకం మండలంలోని రాజుపాలెం యస్సీ కాలనీలోని పాఠశాలలో నేను బడికి పోతా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రదనోపద్యా యురాలు పద్మ శైలజ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ముందుగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడారు. అనంతరం విద్యాశాఖ అధికారి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులే క్రమ శిక్షణతో మెలుగుతారని అన్నారు. ఇక్కడ చదివిన విద్యార్థులే అత్యధిక స్థానాలు మంచి హెూదాలలో వున్నారని గుర్తు చేశారు.ప్రవేటు పాఠశాలల్లో కేవలం బట్టి పట్టే విధానమే అలవాటు అవుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చడం వలన వచ్చే లాభాలు వివరించారు.

అనంతరం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ప్రభుత్వ పాఠశాలలే ముద్దు ప్రవేటు పాటశాల వద్దు అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత వలన పిల్లలు సరిగా చదవలేకపోతున్నారని పాఠశాలకు ఒక ఉపాధ్యాయుని కేటాయించాలని విద్యాశాఖ అధికారికి తల్లిదండ్రులు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు శ్రీనివాసరావు, పాటశాల కమిటి చైర్మన్ సురేష్ నాయకులు కందుల శ్రీను, మానికొండ శ్రీను, చల్ల శ్రీను, బ్రహ్మం, భాస్కరరెడ్డి, దానియేలు, అనిల్, పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్‌గా గమిడి ఉమామహేశ్వరరావు

విశాలాంధ్ర - రేపల్లె : భారతదేశంలో కొనసాగుతున్న వ్యాపారాలలో అగ్రగామిగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) అని నూతనంగా రేపల్లె ఎల్ఐసి బ్రాంచ్‌లో పదవి బాధ్యతలు స్వీకరించిన ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ గమిడి ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు ఎల్ఐసి కార్యాలయ సిబ్బంది, డెవలప్మెంట్ ఆఫీసర్లు, ఏజెంట్లు బ్రాంచ్ మేనేజర్ ఉమామహేశ్వరరావుకి అపూర్వ స్వాగతం పలికారు. పూలమాలలో, పూల గుచ్చాలతో దుశాల వాళ్ళతో విచ్చేసిన మేనేజర్‌ను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఏజెంట్ల సమావేశంలో మేనేజర్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పారిశ్రామిక రంగంలో నూతన అధ్యాయాలను కనుగొనాలని, పాత నీరు పోయి కొత్తనీరు వచ్చినట్లే ఎప్పటికప్పుడు డిజిటల్ యుగంలో ఆనంద యాప్ ద్వారా వ్యాపారంలో ఏజెంట్లు దూసుకు వెళ్లాలని ప్రతి ఇంటికి రక్షణ కవచముల ఇన్సూరెన్స్ పాలసీలను ఇచ్చి కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయటంలో ఎల్ఐసి ఏజెంట్లు పాత్ర ముఖ్యమన్నారు. సేవ దృక్పథంతో ముందుకు నడిచిన నాడే ఏజెంట్లు కూడా ఆర్థికంగా బలపడటానికి ఎల్ఐసి ఒక మార్గమని ఆయన వివరించారు. డెవలప్మెంట్ ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది, ఏజెంట్లు, ఐక్యంగా ఉండి వ్యాపార అభివృద్ధికి పాటుపడాలని ఎల్ఐసి ఏజెంట్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి యూనియన్ నాయకులు బసవరావ్, భాను ప్రసాద్, వాగోలు బాబురావు, కర్ర విల్సన్, గరికపాటి వెంకటేశ్వరరావు, మాధవరావు, కృష్ణారావు, తదితర ఏజెంట్లు పాల్గొన్నారు.

బీసీ ఉద్యమ నాయకుడు భాస్కర్ గౌడ్ మృతికి నివాళి

విశాలాంధ్ర - రేపల్లె : జాతీయ బిసి బహుజన ఫ్రంట్ ఉద్యమ నాయకుడుగా బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి మహాత్మ జ్యోతి రావ్ పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ ఆలోచన విధానాన్ని ప్రజలలోకి తీసుకొని వెళ్ళి వారిని చైతన్య పరచి, రాజ్యాధికార దిశగా ఆలోచించేటట్లు చేసిన గొప్ప వ్యక్తి ఎనుముల భాస్కర్ గౌడ్ అని రేపల్లె తాలూకా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమైక్య మాజీ అధ్యక్షులుపట్టెం శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మృతికి సంతాపం తెలిపి ఘనంగా నివాళురల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాస్కర్ గౌడ్ చిన్నపాటి ఉద్యోగం చేస్తున్నప్పటికీ ఆయన జీవితం మొత్తం బిసిల కోసం నిరంతరం పరితపించే వారన్నారు. అనేక పర్యాయాలు రేపల్లె ప్రాంతంలో కూడా పర్యటించి అనేక బిసి. సమావేశాలలో పాల్గొన్న గొప్ప వ్యక్తి అన్నారు. అలాంటి వ్యక్తి మనల్ని వదిలి మృతి చెందటం చాలా బాధాకరం అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబీకులకు భగవంతుడు తోడుగా ఉండాలని పార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు దాసరి అమర్నాథ్ సమైక్య అధ్యక్షులు దారం సాంబశివరావు, కార్యదర్శి ఆర్ శ్రీనివాసరావు, గౌరవ సలహాదారుడు సిహెచ్ నాగమల్లేశ్వరరావు గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ లక్ష్మణరావు, కోశాధికారి దర్శి భాస్కరరావు, కార్యవర్గ సభ్యులు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.

కారు దగ్ధం : డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - త్రిపురాంతకం : 544డి జాతీయ రహదారిపై డివైడర్ ఢీకొనడంతో కారు దగ్ధం కాగా డ్రైవర్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు వైపు వెళ్తున్న కారు రాజుపాలెం వద్ద అదుపు తప్పి డివైడర్ ఢీకొంది. దీనితో కారులో మంటలు రేగాయి. స్థానికులు అదుపు చేయాలని ప్రయత్నించగా అదుపు కాకపోవడంతో లోపల ఇరుక్కుపోయిన డైవర్ డి.సైదులును బయటకు తీశారు. ఈ ఘటనలో సైదులుకు రెండు కాలు విరగగా అతనికి మెరుగైన వైద్యం నిమిత్తం వినుకొండ తరలించారు. అప్పటికి మంటలు అదుపు కాకపోవడంతో అగ్నిమాపక యంత్రం సహాయంతో మంటలు అర్పారు. అప్పటికే కారు పూర్తిగా దగ్ధం అయింది. పోలీసులు ఘటాన స్థలానికి చేరుకొని జాతీయ రహదారిపై నిలిచిన వాహనాలను పంపి ట్రాఫిక్ అంతరాయం నియంత్రిచారు.

గోనను పరామర్శించిన దళిత నాయకులు

విశాలాంధ్ర - వెలిగండ్ల : తెలుగు దేశం మాజీ మండల అధ్యక్షులు గోన బర్నబాస్ ఇటీవల ప్రమాదవశాత్తు మోటార్ సైకిల్ అదుపుతప్పి కింద పడటంతో ప్రమాదవశాత్తు చేతికి బలమైన గాయం కావడంతో కనిగిరిలోని హర్షిత హాస్పిటల్ నందు చత్ర చికిత్స అనంతరం వెలిగండ్ల మండల దళిత నాయకులు కటికల వెంకటరత్నం శ్రేష్ఠ ఫౌండేషన్ అధ్యక్షులు తగర ఇమ్మానియేల్ బుధవారం ఆయనను కలిసి పరామర్శించి చికిత్స విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కుమారస్వామికి శుభాకాంక్షలు తెలిపిన బార్ అసోసియేషన్

విశాలాంధ్ర-గురజాల: పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కె.కుమారస్వామిని గురజాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు మందపాటి శ్రీనివాసరెడ్డి, అసోసియేషన్ సభ్యులు పూలమాల వేసి శుభాకంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు చల్లారామిరెడ్డి, ఎ.వి పూర్ణారెడ్డి, కెవీ నాగార్జున, బి.ఎన్.వి హనుమంతరావు, అనంతరామయ్య, రాధాకృష్ణమూర్తి, ఎ.శ్రీనివాసరావు కనకం ఆదినారాయణ, షేక్.జానీభాష, కలివేల ప్రభుదాసు, జె చెన్నకేశవరావు, కావూరి రామకృష్ణ, కత్తి చలమరాజు, కర్రా చిన కోటేశ్వరరావు, న్యాయవాది గుమాస్తాల సంఘం అధ్యక్షులు కర్రా గిరిబాబు, గడిపూడి ఆదినారాయణ తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

గిరిజన వసతి, గురుకుల పాఠశాలలపై దృష్టిసారించాలి

విశాలాంధ్ర - చిలకలూరిపేట : బెస్ట్ అవైలబుల్ పాఠశాలలను పునరుద్ధరించడం పట్ల ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక నుంచి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతున్నామని వేదిక కన్వీనర్ బి.శ్రీనునాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎన్ఆర్టీ సెంటర్‌లోని సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గిరిజన గురుకుల పాఠశాలలో గత ప్రభుత్వం ఏఎన్ఎంలను విస్మరిస్తే గిరిజన ఐక్యవేదిక ఫలితంగా ఏఎన్ఎంలను నియమించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రంలో ఉన్న గిరిజన వసతి గృహాల పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉందని వాటిపైన ప్రత్యేకమైన దృష్టి సారించాలన్నారు. వసతి గృహాల్లోను ఏఎన్ఎంలను నియమించాలని అన్నారు. గిరిజన నామినేట్ పదవుల్లో మైదాన ప్రాంత వాసులకు అవకాశం కల్పించే విధంగా చూడాలన్నారు. గురుకుల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల సీట్ల కొరతను సృష్టించి వారికి ఇష్టం వచ్చినవారికి సీట్లు కేటాయిస్తున్నారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయని, అలాంటి పాఠశాలలపైన ప్రత్యేకమైన దృష్టిసారించి ప్రధానోపాధ్యాయులను సస్పెండ్ చేయాలని అన్నారు.

నేడు విద్యాసంస్థల బంద్‌కి సహకరించాలి

విశాలాంధ్ర - చీరాల : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జులై 4 విద్యాసంస్థలు బంద్ నీ తెలియ పరుస్తూ ప్రైవేట్, ప్రభుత్వ విద్యాసంస్థలకు నోటీసులు ఇచ్చారు. ఎస్ఎఫ్ఐ బంద్ జయప్రదం కోరుతూ రేపల్లె పట్టణం, మండలంలో విద్య సంస్థలకు నోటీస్ ఇచ్చిన అనంతరం ఎస్ఎఫ్ఐ డివిజన్ ఉపాధ్యక్షులు వై. నవీన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లీకేజి వల్ల వైద్యవిద్యార్థులు నష్ట పోయారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా ప్రభుత్వరంగ విద్యాసంస్థల్లో సుమారు 61 వేల పాఠశాలలను మూసివేశారు. ఈ నేపథ్యంలో ప్రైవేట్ విద్యారంగం విచ్చలవిడిగా పెరగటంవల్ల ప్రభుత్వ విద్యావ్యవస్థ దెబ్బ తింటుందని, వివిధ యూనివర్సిటీల్లో ప్రశ్నిస్తున్న విద్యార్థులపై పెడుతున్న అక్రమ కేసులను ఎత్తివేయాలని, నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖమంత్రి రాజీనామా చేయాలని, అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో విద్యా రంగంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కారం కోరుతూ రేపు జూలై 4వ తేదీ జరిగేటువంటి విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రేపల్లె పట్టణ కార్యదర్శి ఎం.సూర్య ప్రకాష్, ప్రవీణ్, నాగార్జున, ప్రసాద్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఆలూరి బిక్షాలు

విశాలాంధ్ర - రేపల్లె : నవయుగ అంబేద్కర్ మందా క్రిష్ణ మాదిగ ఆదేశాలు మేరకు బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గంలో ఉన్న ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకుల సమావేశం బుధ వారం జరిగింది. 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ దినోత్సవ సందర్భంగా ప్రతి గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండాల ఆవిష్కరణ ఏర్పాటు చేయాలని కోరుతూ సమావేశంలో తీర్మానించినట్లు ఎమ్మార్పీఎస్ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ కిషోర్ మాదిగ తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్య నాయకులుగా బాపట్ల జిల్లా ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నరసయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు వందనం మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నల్లారి కిషోర్ మాదిగ, ఎంఎస్ పిజిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి నాగేశ్వరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోపి మాదిగ, రేపల్లె నియోజకవర్గం ఇన్చార్జిగా బిక్షాలు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వెంకటేశ్వరావు మాదిగ, చక్రపాణి మాదిగ, బాబురావు మాదిగ, పి. నాగేశ్వరావు మాదిగ, మోహన్ మాదిగ, కూచిపూడి రవీంద్ర మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ వరప్రసాద్‌కు ఎమ్మెల్యే ఏలూరి నివాళి

విశాలాంధ్ర-పర్చూరు : నియోజకవర్గంలోని చినగంజాం ఎంపీడీఓ వరప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం చినగంజాం ఎంపిడిఓ కార్యాలయంలో సంతాప సభ జరిగింది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సభలో పాల్గొని వరప్రసాద్ సేవలను కొనియాడారు. దీనికి ముందు అదే గ్రామానికి చెందిన తాటి రాజశేఖర్ దశదిన కార్యక్రమానికి హాజరైన ఏలూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వీరివెంట మండల అధ్యక్షులు పొద వీరయ్య, అధికారులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

వివాదాలు సృష్టిస్తే సహించను

ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

విశాలాంధ్ర - బాపట్ల : పచ్చని పల్లెల్లో వివాదాలు సృష్టించాలని చూస్తే సహించనని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. బాపట్ల మండలం పోతురాజు కొత్తపాలెం టిడిపి నాయ కులు దైవానికి మొక్కులు తీర్చుకునే క్రమంలో వైసిపి నాయకులు టిడిపి నాయకులపై దాడులు చేయడంతో టిడిపి నాయకులకు తీవ్ర గాయాలైయ్యాయని తెలిపారు. బాపట్ల ఏరియా వైద్య శాలలో చికిత్స పొందుతున్న టిడిపి నాయకులైన క్షతగాత్రులను బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వేగేశన మాట్లాడుతూ ఎన్నికల సమయాలలోనే పార్టీల నాయకులు రాజకీయం చేయాలని ఎన్నికల అనంతరం అన్ని పార్టీల కార్యకర్తలు నాయకులు కలిసి మెలిసి స్నేహ బంధంగా ఉండాలని తెలిపారు. నియోజకవర్గంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు అల్లర్లు సృష్టిం చాలని చూసిన వివాదాలు అయ్యేవిధంగా రెచ్చకొట్టిన అటువంటి వారిపై పోలీసులకు చట్టపర మైన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ప్రజలందరూ ఏటువంటి వివాదాలలో పాల్గొన కుండా స్నేహభావంతో ప్రతి ఒక్కరు మెలిగి ఉండాలని ఎమ్మెల్యే తెలి పారు. అలా కాదని టిడిపి నాయకులపై దాడులు చేసిన,టిడిపి వాళ్ళను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించిన సహించేది లేద న్నారు. బాధితులను పరామర్శించిన అనంతరం జరిగిన వివాదంపై పూర్తిస్థాయి సమాచారం అం దించాలని పోలీసులను ఆదేశించారు. గ్రామాలలో ఎక్కడ ఎటువంటి వివాదాలకు తావు లేకుండా పర్యవేక్షణ చేయాలని పోలీసులకు సూచించారు.

డెంగ్యూపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కూచినపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ నాగార్జున, డాక్టర్ ప్రణవి అన్నారు. డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా బుధవారం మండలంలోని కూచినపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో డెంగ్యూ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ప్రజలు డెంగ్యూతో పాటు ఇతర అంటువ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ వ్యాధి రాకుండా ఉండాలంటే దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ వ్యాధి సోకిన వారిలో తీవ్ర తలనొప్పి, తీవ్ర జ్వరం, శరీరంపై దద్దుర్లు, కండరాలు, కీళ్ళ నొప్పులు, అలసట మొదలగు లక్షణాలు ఉంటాయన్నారు. ఈ వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తమ ఇంటి చుట్టుపక్కల ప్రాంతాలలో నీరు నిల్వలేకుండా చూసుకోవాలని, ఇంటి ఆవరణలో పాత టైర్లు, డబ్బాలు, కొబ్బరి బోండాలు, వాడిన కూలర్లు, ప్లాస్టిక్ గ్లాసులు ఇంటి పరిసరాల నుంచి తొలగిం చాలన్నారు. దోమల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని ప్రజలకు సూచించారు. ఎవరికైనా డెంగ్యూ వ్యాధి లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలో గల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రక్త పరీక్షలు చేయించుకుని చికిత్సలు తీసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మురళి, వైద్య సిబ్బంది విజయ్ సుశీల, హెచ్ఇఓ సాంబశివ రావు, ఏఎన్ఎంలు, ఎంఎల్హెచ్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్లు అందజేత

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని ఏట్రవారిపాలెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్, యూనిఫామ్, బెల్ట్, షూ కిట్‌లను గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి, కార్యదర్శి డి.పద్మావతి, ప్రధానోపాధ్యాయురాలు కె.జ్యోతి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుంచే కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని తెలిపారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

హిందీ పాఠ్యపుస్తకంపై పునరాలోచన చేయాలి

విశాలాంధ్ర - పర్చూరు : పదవ తరగతి హింది పాఠ్య పుస్తకంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని హింది టీచర్స్ యూనియన్ బాపట్ల జిల్లా అధ్య క్షులు సిహెచ్. హనుమంతురావు కోరారు. స్థానిక కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని వెయ్యి పాఠశాలల్లో ఎన్‌సీఈఆర్టీ పాఠ్యాం శాలతో కూడిన పుస్తకాలను హిందీఏతర రాష్ట్రం అయిన మన రాష్ట్రంలో ప్రవేశపెట్టటం వలన విద్యార్థులకు సంకటంగా మారిందని తెలిపారు. మన రాష్ట్రంలో హిందీని ద్వితీయ భాషగా పరిగణిస్తామని, పాఠ్యాంశాలు కఠినత్వంతో విద్యార్థులలో పఠనాశక్తి, సృజనాత్మకతకు ఆటంకం కలుగుతుందని, గతంలో ఉన్న హిందీ పాఠ్యపుక్తకాన్ని కొనసాగించి భాషా వికాసానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.